



ప్రతి ఒక్కరికీ సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

పోలవరం రూరల్: ప్రతి ఒక్కరికీ సంపూర్ణ ఆరోగ్యం కల్పిస్తూ రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చి దిద్దడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష చేపట్టినట్లు పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పేర్కొన్నారు. పోలవరం పంచాయతీ పరిధిలోని కొత్త రామయ్యపేటలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని బాలరాజు ప్రారంభించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పౌష్టికాహారం స్టాల్స్‌ను ఆయన పరిశీలించారు.

సచివాలయంలో హెల్త్‌క్లినిక్ ప్రారంభం

పోలవరం పంచాయతీ ఆవరణలో రూ.24 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన హెల్త్ క్లినిక్ సెంటర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, ఎంపీటీసీలు కాశి ధనలక్ష్మి, యామల శ్రీదేవి, అధికారులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

లింగపాలెం: తోచలకరాయుడుపాలెంలో పార్టీ మండల అధ్యక్షుడు కొఠారి మోహన్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సర్పంచ్ శోభారాణి ప్రారంభించారు. 484 మంది వైద్య సేవలు పొందారు.

జంగారెడ్డిగూడెం రూరల్: లక్కవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఎంపీపీ కొదమ జ్యోతి, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, సర్పంచ్ గెల్లా వెంకట రమణ, పార్టీ నేతలు వామిశెట్టి హరిబాబు, నిమ్మ గురునాథరెడ్డి పాల్గొన్నారు.


జగనన్న సురక్ష కార్యక్రమంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహారాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బాలరాజు

కుక్కునూరు: దాచారం సచివాలయ పరిధిలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం జరిగింది.ఎంపీటీసీ సోడే సాదు, నాయకులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం: వేదాంతపురంలో ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో 320 మంది వైద్యసేవలు పొందారు. స్టేట్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంజిమాల దేవి, జెడ్పీటీసీ శ్రీలక్ష్మి, జీటీఎస్ రాజు పాల్గొన్నారు.

కామవరపుకోట: తడికలపూడి సచివాలయం ఒకటిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. జెడ్పీటీసీ రమేష్, సర్పంచ్ రజిని శ్రీనివాస్, ఉపసర్పంచ్ కోలా విష్ణు మిడత రమేష్‌బాబు పాల్గొన్నారు.

చింతలపూడి: లింగగూడెం సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. సర్పంచ్ పెనుబోయిన ప్రభావతి, ఎంపీటీసీ మేడి వరలక్ష్మి, సీహెచ్ జ్ఞానారెడ్డి పాల్గొన్నారు.

ద్వారకాతిరుమల: రామసింగవరంలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. జెడ్పీటీసీ శామ్యూల్, సర్పంచ్ ఆకురాతి ధానేశ్వరరావు, ఉప సర్పంచ్ ఉప్పలపాటి మునేశ్వరరావు పాల్గొన్నారు.

వేలేరుపాడు: కన్నాయిగుట్టలో పాఠశాల ఆవరణలో తిర్లాపురం సర్పంచ్ విజయ అధ్యక్షతన ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. 331 మంది వైద్యసేవలు పొందారు. జెడ్పీటీసీ గుజ్జా రామలక్ష్మి, ఎంపీటీసీ రత్తమ్మ, కేసగాని శ్రీనివాసగౌడ్, తహసీల్దార్ జీ ఎలీషా పాల్గొన్నారు.

టి.నరసాపురం: తెడ్లంలోని ఆర్‌సీఎం స్కూల్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 400 మందికి పైగా వైద్యసేవలు పొందారు. డీఎల్‌పీవో ఎండీ రజావుల్లా, ఎంపీడీఓ మంగా కుమారి, ఎంపీటీసీ బండి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

బుట్టాయగూడెం: కామయ్యకుంటలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. సర్పంచ్ పెడకం విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'గడపగడపకు'

పోలవరం రూరల్: పోలవరం పంచాయతీ పరిధిలోని కృష్ణారావు పేట, యడ్లగూడెం ప్రాంతాల్లో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుతీరుపై ఆరాతీశారు. ఒకొక్క సచివాలయానికి రూ.40 లక్షల నిధులు మంజూరవుతాయని, వాటితో గ్రామంలో అభివృద్ధి పనులు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

జగ్జీవన్‌రామ్ విగ్రహం ధ్వంసం

కొయ్యలగూడెం: రామానుజపురంలో మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయగా గురువారం ఉదయం స్థానికులు గుర్తించారు. దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. జంగారెడ్డిగూడెం సీఐ రాజేష్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టడంతో ఆందోళనకారులు విరమించారు.

దాకే అభిమన్యుడికి నివాళి

పోలవరం రూరల్: పాతపట్టిసీమలో దాకే అభిమన్యుడు వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యే బాలరాజు అభిమన్యుడికి నివాళులు అర్పించారు.

ఈవోపీఆర్‌డీగా రామ్‌ప్రసాద్

టి.నరసాపురం: టి.నరసాపురం మండలం ఈవోపీఆర్‌డీగా ఎంపీఎస్ రామ్‌ప్రసాద్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.

















